ప్రకాశం జిల్లా తేది:16.02.2024

**ఈ నెల 20న రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాకు రాక దృష్ట్యా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ప్రకాశం జిల్లా కలెక్టర్, ఎస్పీ మరియు ప్రజా ప్రతినిధులు**

**ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు**

పేదలకు ఒంగోలు నగరంలోని N.అగ్రహారం మరియు వెంగముక్కలపాలెం గ్రామాల్లో జగనన్న టౌన్ షిప్ లలో ఇళ్ల పట్టాల పంపిణీకి ఈ నెల 20వ తేదీన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.యస్.జగన్ మోహన్ రెడ్డి గారు ఒంగోలు రానున్ననేపథ్యంలో అగ్రహారం గ్రామ పరిసర ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లను, హెలిప్యాడ్, పార్కింగ్ ప్రాంతాలను, సభ వేదిక ప్రాంతాన్ని మరియు పలు ప్రాంతములను జిల్లా కలెక్టర్ శ్రీ ఏ.యస్.దినేష్ కుమార్ IAS గారు, జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారు, ఒంగోలు యంఎల్ ఏ శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి గారు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు.

సభ వేదిక,హెలిప్యాడ్ ప్రదేశం, పార్కింగ్ ప్రాంతాలు, సీఎం కాన్వాయ్ రూట్ మరియు చుట్టు ఉన్న ప్రాంతములను పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు తెలియజేసారు.

ఎస్పీ గారి వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ASP (క్రైమ్)యస్.వి. శ్రీధర్ రావు, AR అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ యం.కిషోర్ బాబు, DSB DSP ఎ.రామచంద్ర, ట్రాఫిక్ డిఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు, ఆర్ఐలు మరియు తదితరులు ఉన్నారు.







